# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 23 | 27.09.2025 | శనిఈఆవారం | పేజీలు : 02



**WANTED** విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745







# ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటితరానికి ఆదర్శం

## ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్

**పాలకుర్తి వాణి, జనగామ:** కలెక్టరేట్ లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవ వేడుకలను అధికారికంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభను రజక కుల కులస్థులతో ఇతర కుల సంఘాల నాయకులు, అధికారులతో కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం తెలంగాణ ప్రాంతంలో రైతాంగ సాయుధ పోరాట యోధురాలిగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు బాసటగా నిలిచిన మహనీయురాలని, నేటితరం ఆమె అడుగు జాడల్లో నడుస్తూ సమాజ చైతన్యానికి పాటుపడాలన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి నరసింహారావు, సహాయ బి.సి.సంక్షేమాధికారి బి.రవీందర్, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు మదార్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు నరేష్, డాక్టర్ కల్నల్ బిక్షపతి, ఏఎంసీ చైర్మన్ శివరాజ్ యాదవ్ దిశ సభ్యులు శ్రీనివాస్, ఆర్టిఏ సభ్యులు అభి గౌడ్ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఉపేందర్ లింగాల గణపురం మండల రజక సంఘం అధ్యక్షులు రాజు జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల బాలరాజు గీత కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బల్దే వెంకట మల్లయ్య ఇతర కుల సంఘ సభ్యులు జిల్లా అధికారులు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల పాలకుర్తి తెగువ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పుకణిక వీర వనిత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. చౌరస్తాలో ఆమె విగ్రహానికి పూలమాలేసి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. మార్కెట్ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్, జిల్లా sc సెల్ ఉపాధ్యక్షులు జలగం కుమార్, పాలకుర్తి గ్రామ అధ్యక్షులు కమ్మగాని నాగన్న, మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు లావుడియా భాస్కర్ నాయక్, విఆర్ ఫౌండేషన్ మొలుగురి యాకన్న, పన్నీర్ వెంకన్న, మాజీ వార్డ్ నెంబర్ పెనుగొండ రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నారగని ఎల్లయ్య, గడ్డం బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లైఓవర్ నిర్మాణం పనులు ప్రారంభం

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** హైదరాబాద్ లో రోడ్లు భవనాలు, సినిమా ఫోటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి శుక్రవారం కలిశారు. అనంతరం మంత్రి, ఎమ్మెల్యే తో నేషనల్ హైవే అధికారులు సమావేశమయ్యారు. మిర్యాలగూడ పట్టణంలో నందిపాడు చౌరస్తా నందు నిర్మిస్తున్న నూతన ఫ్లైఓవర్ ప్రేపరషన్ పేపర్ వర్క్స్ పూర్తవడంతో మినిస్టర్ కి అధికారులు వివరించారు. మంత్రి మాట్లాడుతూ.. విజయదశమి రోజు ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ప్రారంభించాలని నిర్ణయించామన్నారు. అలాగే త్వరగా పూర్తి చేసి ఇవ్వాలని సూచించారు.



## కొత్త డీజీపీగా శివధర్ రెడ్డి నియామకం

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త డీజీపీగా శివధర్ రెడ్డిని నియమించింది. రాష్ట్ర పోలీసు విభాగంలో పలు కీలక హోదాల్లో సేవలందించిన ఆయనను ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు డిజిపి బాధ్యతలకు నియమించారు. ఇప్పటి వరకు డీజీపీగా పనిచేసిన అధికారిని తప్పించి శివధర్ రెడ్డి అధికారికంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ నియామకంతో రాష్ట్రంలో నూతన పోలీసు పరిపాలన విధానం అమలులోకి రానుందని అధికారులు భావిస్తున్నారు.





## పాలకుర్తిలో ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ : పాలకుర్తి మండల కేంద్రంలో ఎమ్మెల్సీ గోరటి వెంకన్న శుక్రవారం సందడి చేశారు. చారిత్రక ప్రాంతాల సందర్శనలో భాగంగా పాలకుర్తికొచ్చిన ఆయనకు సాహితివేత్తలు, జర్నలిస్టులు స్వాగతం పలికారు. సీనియర్ జర్నలిస్టు లక్ష్మీనారాయణ నివాసంలో కాసేపు సేదతీరి సమకాలీన అంశాలపై వారు ముచ్చటించారు. సత్యనారాయణ, సాయి సందీప్ పాల్గొన్నారు.






# దుర్గా మాతకు కుంకుమార్చన

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** బమ్మెరలో పోతన యూత్ ఆధ్వర్యంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం అమ్మవారు మహాలక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. కుంకుమార్చనలో ఆడపడుచులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే పాలకుర్తిలో శాంతినగర్ క్రాంతి యూత్ ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. ఆడపడుచులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

### కరెన్సీతో అలంకరణ

పాలకుర్తి మండల కేంద్రంలోని గుడివాడ శ్రీ విగ్నేశ్వర కమిటి ఆధ్వర్యంలో 5వ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని (నూతన) 50 రూపాయల నోట్లతో కమిటీ సభ్యులు అలంకరించారు.





# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి వేడుకలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని బారాస ఆధ్వర్యంలో నిర్వహించారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులుపసునూరి నవీన్ ఆమె విగ్రహానికి పూలమాలవేసి సేవలను కొనియాడారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ చరిత్రలో మైలురాయిగా నిలిచారన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాతగా, సామాజిక మార్పుకు దారితీసిన ధైర్యవంతురాలిగా ఆమె తరం తరాలకి స్ఫూర్తిగా నిలుస్తారన్నారు. మాచర్ల ఎల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి, పాము శీను మండల ఉపాధ్యక్షులు, కదుదుల కరుణాకర్ రెడ్డి, యాకూబ్ నాయక్, గాదెపాక శ్రీనివాస్, యాకుబ్, రాజ్ మహమ్మద్, జోగు గోపి, కందుకూరి రాజేంద్ర చారి, జంపాల అంజయ్య, లొంక మల్లేష్, కోల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




# దేశం గర్వించదగ్గ నేత మన్మోహన్ సింగ్

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ

పాలకుర్తి వాణి, పాలకుర్తి : బహుముఖ ప్రజ్ఞశాలి, ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అన్ని రంగాల్లో ముందు నడిపించిన గొప్ప నాయకుడు, దేశం గర్వించదగ్గ నేత మన్మోహన్ సింగ్ అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మన్మోహన్ సింగ్ జయంతిని క్యాంప్ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడియా మంజుల భాస్కర్, మాజీ .ఎంపీపీలు గడ్డం యాక సోమయ్య ,.కారు పోతుల శ్రీనివాస్ గౌడ్, వి ఆర్ ఫౌండేషన్ అధినేత మెలుగురి యాకన్న గౌడ్, జలగం కుమార్,నీరటిచంద్రయ్య, నల్ల మాస రమేష్ గౌడ్, గడ్డం బాబు, మంగ శోభన్ బాబు, నాయకులు పాల్గొన్నారు.



# 856 కిలోల గంజాయి దహనం

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** హైదరాబాద్‌లోని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ డైరెక్టర్ ఆదేశాల మేరకు, డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 19 కేసుల్లో స్వాధీనం చేసుకున్న గంజాయిని పోలీసులు దహనం చేశారు. రూ.4,28,27,500 విలువ గల 856.550 కిలోల గంజాయిని హనుమకొండ జిల్లా కాకతీయ మెడిక్లీన్ సర్వీసెస్ వద్ద దహనం (ఇన్సినరేషన్ పద్ధతి) చేశారు. కార్యక్రమంలో డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ అంకిత్ కుమార్ సంక్వార్, ఐపీఎస్, డీసీపీ ఈస్ట్ జోన్, ఎన్.రవి, అదనపు డీసీపీ (అడ్మిన్), పి.డేవిడ్ రాజు, ఏసీపీ సీసీఆర్‌బీ, వరంగల్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ బద్దంగానే లంబాడిలను

# ఎస్టీ జాబితాలో చేర్చారు

పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ : జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో బానోత్ మహేందర్ నాయక్ ఆధ్వర్యంలో లంబాడీల జాయింట్ యాక్షన్ కమిటీ జనగామ జిల్లా విస్తృతస్థాయి సమావేశం పాలకుర్తిలో శుక్రవారం నిర్వహించారు. తెలంగాణలో ST జాబితా నుండి లంబాడిలను తొలిగించాలని వెంకట్రావు, బాబురావు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని గిరిజన నాయకులు పిలుపునిచ్చారు. JAC రాష్ట్ర కమిటీ కన్వీనర్లు భూక్యా జైసింగ్ రాథోడ్, జాటోత్ కిషన్ నాయక్, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ దారావత్ జైసింగ్ నాయక్, ఉమ్మడి వరంగల్ జిల్లా కో కన్వీనర్ దారావత్ కిషన్ నాయక్ పాల్గొని మాట్లాడారు. భారత పార్లమెంట్ లో చట్ట సవరణ ప్రకారం 1976లో ఆర్టికల్ 342 ప్రకారం ST జాబితాలో లంబాడిలను చేర్పించారన్నారు.... తెలుపుతూ,ST జాబితా నుండి లంబాడిలను తొలిగించాలని ఎవరైనా కుట్రపన్నితే రాష్ట్రంలోని లంబాడిలాంత ఏకమై జాతి ద్రోహుల కుట్రలను తిప్పికొట్టాలని సూచించారు. మన బంజారా జాతి ఐక్యతను చాటి చెప్పేలా అందరూ ఏకం కావాలని కోరారు. లకావత్ వెంకట్ నాయక్, లకావత్ నాగరాజు నాయక్, లకావత్ సురేష్‌నాయక్, ధరావత్ యాకుబ్ నాయక్, లావుడ్యా దేవేందర్ నాయక్, బానోత్ రాజన్న నాయక్, దారావత్ మహేష్ నాయక్, భూక్యా కిషన్ నాయక్, గుగులోత్ పటేల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# రౌతు రమేష్‌కుమార్‌కు సన్మానం

**పాలకుర్తి వాణి, హన్మకొండ :** ఇటీవల విద్యుత్ ఉద్యోగిగా పదవీ విరమణ చేసిన దళిత బహుజన ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఎస్సీ, ఎస్టీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యుడు రౌతు రమేష్‌కుమార్‌ను ఉదయం మిత్రమండలి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ జాతీయ నేత, ఉదయం మిత్రమండలి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి కృష్ణారెడ్డి, కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు కన్నా పరశురాములు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు తదితర పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341